## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ



ఎల్‌ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 12 : హబ్సిగూడలోని ఎమ్మెల్యే నివాసంలోని కార్యాలయంలో గురువారం రూ.95 వేల ఎల్‌ఓసీని అందజేశారు. ఈమేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతులమీదుగా దరాఖాస్తుదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, నందికంటి శివ, ప్రదీప్‌రెడ్డి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పికెటింగ్ పాయింట్ల ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ ఆర్‌ఓ, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య తదితరులు

ఉప్పల్, అక్టోబర్ 12 : ఉప్పల్, మల్కాజిగిరి అసెంబ్లీ పరిధిలో పోలీస్ పికెటింగ్ పాయింట్ల ఏర్పాటుపై గురువారం చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ ఆర్‌ఓ అభిషేక్ అగస్త్య, మల్కాజిగిరి అసెంబ్లీ ఆర్‌ఓ ఎన్.రవికిరణ్‌లు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలను గుర్తించారు. మల్కాజిగిరి అసెంబ్లీ పరిధిలోని సరిహద్దులోని ఏఎస్‌రావునగర్-నేరేడ్‌మెట్ ప్రాంతంలోని జ్యోతిరావుపూలే విగ్రహ ప్రాంతం, కుషాయిగూడ బస్‌డిపో రోడ్డు, ఉప్పల్ అసెంబ్లీ సరిహద్దులోని హైటెన్షన్ రోడ్డు డిఫెన్స్‌కాలనీ, ఏపీఐఐసీ కాలనీ జంక్షన్(జడ్‌టీసీ సెంటర్)లలో పోలీస్ పికెట్ పాయింట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తనిఖీలు నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు. నగదు, లిక్కర్‌లపై తనిఖీలు ఉంటాయని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా తగిన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

## 'కాప్రా చెరువు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి'

కాప్రా, అక్టోబర్ 12: కాప్రా పరిధిలోని కాలనీల ప్రతినిధుల సర్వసభ్య సమావేశం కాప్రా డివిజన్ ఆదిత్యనగర్ కాలనీ పార్కులో జరిగింది. ఈ సందర్భంగా కాప్రా పరిధిలో పలు కాలనీల్లో నెలకొన్న ట్రాఫిక్, ఇతర సమస్యలతో పాటు కాప్రా చెరువు పరిరక్షణకు తీసుకోవల్సిన చర్యలపై ప్రతినిధులు చర్చించారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కాలనీల్లోని ప్రధాన సమస్యలు వివరించి వాటిని శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో కేసీసీ అధ్యక్షులు ఎన్.సంజీవరెడ్డి, కార్యదర్శి మధుకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు , కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఎల్ ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

రామంతాపూర్/కాప్రా, అక్టోబర్ 12 : రామంతాపూర్ భరత్‌నగర్‌లో నివాసముంటున్న కె, ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బీఎల్‌ఆర్ ట్రస్టు ట్రస్టు అధినేత బండారు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ప్రతినిధులు 10 వేల నగదును కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు జాహంగీర్, చాంద్‌పాష, స్వామి, వరుణ్‌యాదవ్,బాలు, సర్ఫరాజ్, సయ్యద్‌యుసుఫ్‌బాయ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**కాప్రా డివిజన్‌లో:** వంపుగూడలో పేద కుటుంబానికి చెందిన వంట మాస్టరు సోమయ్య మృతి చెందడంతో బీఎల్‌ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు వంపుగూడకు చెందిన ప్రతినిధులు పీసరి మల్లారెడ్డి, కృష్ణ, కిట్టు, గణేష్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ట్రస్టు తరపున రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు.

# బీఆర్‌ఎస్‌తోనే..మరింత అభివృద్ధి

**బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**

నియోజకవర్గ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియగాంధీనగర్, గాంధీనగర్ కాలనీలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పర్యటించి కాలనీ వాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీవాసులు నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించి ఏకగ్రీవ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, కాలనీల్లో రహదారి నిర్మాణం పనులు చేపట్టడంతో పాటు వీధిదీపాల నిర్వహణ మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కాలనీలో నిర్మిస్తున్న అమ్మవారి ఆలయానికి ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

– చర్లపల్లి/రామంతాపూర్/మల్లాపూర్/కాప్రా, అక్టోబర్ 12 :



చర్లపల్లి డివిజన్ సోనియాగాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తదితరులు

### రామంతాపూర్ డివిజన్‌లో గడప, గడపకు

రామంతాపూర్ డివిజన్‌లోని భరత్‌నగర్, హనుమాన్ వ్యాయామశాల బాలాజీనగర్ శాంతినగర్,తదితర ప్రాంతాల్లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్ననాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ బండారు లక్ష్మారెడ్డిని గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకూర సరితా శ్రీకాంత్‌గౌడ్,ముస్తాక్, చాంద్‌పాషా,మధుసూదన్‌రెడ్డి,సంపత్ రావు,శాగ రవీందర్,రాజుయాదవ్,తిప్పని సంపత్‌కుమార్,సూరంశంకర్, బోసాని పవన్‌కుమార్,కొప్పు నర్సింగ్‌రావు,శ్రీకాంత్‌గౌడ్,జహంగీర్,ముత్యాల మధు,సమీర్,తిరుమల,శ్రీనివాస్‌రెడ్డి, స్వప్నా,చాపల లక్ష్మి,తూముల విజయలక్ష్మి, సబితా,మున్నారాజు, సతీష్,సాయి, లక్ష్మణ్,లడ్డుబాయ్, బాబురావు,బాలాకుమార్,సైదులు మేస్త్రి,మల్లేశ్‌యాదవ్,బబ్లు, టిల్లు, తదితరులు పాల్గొన్నారు.

**మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో**

ఉప్పల్ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త నాయకులు కలిసి కట్టుగా పని చేసి ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగుర వేసేందుకు నడుం బిగించాలని కార్పొరేటర్ జె. ప్రభుదాస్ అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జి. శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రేపటి కార్యాచరణలో బాగంగా డివిజన్‌లోని కాలనీకి ఒక గ్రూపు ఏర్పాటు చేసుకొని కార్యకర్తలు నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తు సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.



కాప్రా డివిజన్ న్యూ ఇందిరానగర్ కాలనీలో ప్రచారానికి ముందు బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కాప్రా డివిజన్‌లో..**

డివిజన్ పరిధిలోని న్యూ ఇందిరానగర్ కాలనీలో కాప్రా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఉప్పల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. అంతకుముందు ఇందిరానగర్ కూడలి వద్ద బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు.

డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు సుడుగు మహేందర్‌రెడ్డి, బైరి నవీన్‌గౌడ్, గిల్బర్ట్, బంక వెంకటేష్ ,ఎన్.మహేష్, కొండల్‌గౌడ్, వంశరాజ్‌మల్లేష్, బైరి భాస్కర్‌గౌడ్, కొప్పులకుమార్, మచ్చపాండు, సోమ్‌నాథ్, శ్రీకాంత్, భిక్షపతి, మల్లారెడ్డి, ఎండీ గౌస్, అలీ, రఫీక్, గణేష్, సురేఖ, దేవి, సుజాత, దివ్యలత తదితరులు పాల్గొన్నారు.



రామంతాపూర్ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్, అధ్యక్షుడు జి. శ్రీనివాస్‌రెడ్డి



కాప్రాడివిజన్ న్యూ ఇందిరానగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

## పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 12: ప్రతి ఒక్క విద్యార్థినీవిద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శైలజ సూచించారు. గురువారం వాజ్‌పెయినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో 'పిల్లల కోసం'అనే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ జాతీయ సేవా విభాగంలో వలంటరీగా నమోదైన విద్యార్థినీవిద్యార్థులు చదువులో ఎవరైతే వెనుకబడి ఉన్నారో వారిని గుర్తించి సమయస్ఫూర్తిగా చదువులో సహాయం అందించాలని కోరారు.

అనంతరం ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎ. చంద్రయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఒక మొక్కను నాటి ఆ మొక్కను దత్తత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా విభాగం అధిపతులు డాక్టర్ ఎస్ రమేశ్, డాక్టర్ జీఎన్. జగన్, జి. మల్లిక , కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ ఎ. రచన, డాక్టర్ ఏ అహల్య పాల్గొన్నారు.